# రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్

కందుకూరు, సెప్టెంబర్ 30: రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. శనివారం వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ కృష్ణ రాంగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటి వరకు రూ.1302 మంది రైతులకు రుణమాఫీ అయినట్లు తెలిపారు. సహకారం సంఘం ద్వారా ప్రభుత్వం పంట రుణాలతో పాటు ఎరువులు, విత్తనాలు దీర్ఘకాలిక రుణాలు అందజేస్తున్నట్లు చెప్పారు. అదనంగా రుణాలు కావాల్సిన రైతులకు జిల్లా హెచ్‌డీసీసీ బ్యాంకుకు ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. వరిధాన్యం సంఘం ద్వారా కొనుగోళ్లు చేయటం జరుగుతుందని వివరించారు. సమావేశంలో వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజయేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్లు సురసాని శేఖర్‌రెడ్డి, నర్సింహ, అంజమ్మ, యశోధ, వెంకట్రాంరెడ్డి, పాండురంగారెడ్డి, చంద్రు, పొట్టి ఆనంద్, స్థానిక సర్పంచ్ శమంతకమణి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాకి దశరథ ముదిరాజ్, సర్పంచ్ మహేశ్, నాయకులు అర్చన పాండు, సదానందం గౌడ్, దేశం కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, దేవీలాల్, పొన్న అంజయ్య, సంజీవరెడ్డి, సురసాని కృష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి, కార్యదర్శి యాదగిరి రెడ్డి, రాములు, మహేశ్, పర్వతాలు, కీర్తిని, రాకేశ్, ఆంజనేయులు, శ్రీహరి, పారిజాతం, రైతులు ఉన్నారు.

## మాల సంఘం భవనానికి స్థలం కేటాయించాలి

ఆర్కేపురం, సెప్టెంబర్ 30 : తెలంగాణ ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన బక్కి వెంకటయ్యను శనివారం తెలంగాణ మాల సంఘాల జేఏసీ తరపున హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మాల సంఘాలు అనేక పోరాటాలు చేసిన అనంతరం దళితుల్లో సమన్యాయం పాటించి బక్కి వెంకటయ్యకు కమిషన్ పదవికి ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు మాల సంఘాల జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ నగరంలో మాల భవన్‌కు 5 ఎకరాల స్థలం కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బక్కి వెంకటయ్యను కలిసిన వారిలో బేర బాలకిషన్, చెరుకు రామచందర్, తాళ్లపల్లి రవి, రావుల అంజయ్య, శివరాజ్ గడ్డం, సత్యనారాయ తదితరులు ఉన్నారు.



ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న మాల సంఘం ప్రతినిధులు

## కులవృత్తుల సంక్షేమానికి పభుత్వం కృషి



చేప పిల్లలను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ జంగారెడ్డి

కందుకూరు, సెప్టెంబర్ 30: కులవృత్తుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు జడ్పీటీసీ జంగారెడ్డి తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఉచిత చేప పిల్లలను శనివారం ఎంపీపీ మంద జ్యోతితో కలిసి మత్స్యకారులకు, ముదిరాజ్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేపలపై ఆధారపడే జీవిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులకు, చేపలను విక్రయించే వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటున్నట్లు తెలిపారు. చేప పిల్లలను విక్రయించుకోవడానికి మోపెడ్, వలలను ఇస్తున్నట్లు చెప్పారు. ముదిరాజ్‌ల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు బాలేశ్ ముదిరాజ్, యాదయ్య, నర్సింహ, ఉదయ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీరామకాలనీకి మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి

పహాడీషరీఫ్, సెప్టెంబర్ 30: నేడు ఆదివారం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామకాలనీకి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రానున్నారు. ఉదయం 10 గంటలకు వివిధ కుల సంఘాల భవనాలకు శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కులసంఘాల ఆత్మీయ సమ్మేళన సభలో వారు పాల్గొని ప్రసంగించనున్నట్లు బీఆర్ఎస్ జల్‌పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్దన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## డ్రైనేజీ సమస్య సత్వర పరిష్కారానికి కృషి



పద్మావతి కాలనీల్లో సమస్యలపై చర్చిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, సెప్టెంబర్ 30: డివిజన్ పరిధిలోని శ్రీపద్మావతి కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్య సత్వర పరిష్కారానికి కృషిచేస్తానని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి తెలిపారు. శనివారం హయత్‌నగర్ డివిజన్‌లోని శ్రీపద్మావతి కాలనీలో డ్రైనేజీ మాన్‌హోల్స్ నిండి వీధుల్లో ప్రవహిస్తున్నాయన్న సమాచారం మేరకు కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో డ్రైనేజీ నిండిపోయి వీధుల్లో విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుందన్నారు. దీంతో కాలనీవాసులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులతో చర్చించి డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషిచేస్తానని హామీనిచ్చారు. డివిజన్ పరిధిలోని సమస్యాత్మక కాలనీల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.


**హెచ్చరిక ప్రకటన**

నా క్లయింట్ తరపున సాధారణ ప్రజలందరినీ ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా నా క్లయింట్ ఆల పురుషోత్తం రావు తండ్రి ఆల అంజయ్య, నివాసం: ఇం.నం. 14-2-337/13, పాన్ మండి దగ్గర, గోషామహల్, హైదరాబాద్ వారు దావా షెడ్యూల్ ఆస్తి అనగా రంగారెడ్డి జిల్లా, కందుకూర్ మండలం, పులిమామిడి గ్రామం వద్ద గల ఎ. 14-38 గుంటల విస్తీర్ణం, సర్వే నం. 446 కలిగిన వ్యవసాయ భూమికి సంబంధించి బొండుగుల వెంకటేష్, తండ్రి లేట్ బి. కృష్ణ, నివాసం: ఇం.నం. 18-9-124, చాంద్రాయణగుట్ట, హైదరాబాద్ & 12 ఇతరులపై గౌరవనీయ V అడిషనల్ జిల్లా జడ్జి, ఆర్ఆర్‌జిల్లా ఎట్ ఎల్.బి.నగర్ వారి ఫైల్‌పై O.S.నం. 105/2023 ప్రకారం విభజన మరియు విడి స్వాధీనత కొరకు దావా దాఖలు చేసారు. మరియు రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు అనగా అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ GPA విత్ పొసెషన్ డాక్యుమెంట్ నం. 600/2008. తేది: 25-01-2008, సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 3828/2008, తేది: 26-04-2008, డాక్యుమెంట్ నం. 2281/2016, తేది: 26-04-2016, డాక్యుమెంట్ నం. 2282/2016, తేది:26-04-2016, అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ GPA డాక్యుమెంట్ నం. 5245/2018, తేది: 06-01-2018 మరియు డాక్యుమెంట్ నం. 5244/2018, తేది: 22-02-2018 లను చెల్లనివిగా ప్రకటించవలసిందిగా మరియు నాక్లయింట్ బాధ్యత వహించరని ప్రకటించవలసిందిగా దావా దాఖలు చేసారు. దావా పెండింగ్‌లో ఉన్న సమయంలో బొండుగుల వెంకటేష్, తండ్రి లేటు బి. కృష్ణ & ఆనెగోని అంజయ్య గౌడ్‌లు మూడవ పార్టీల పేరున పైన తెలిపిన ఆస్తిని అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నిస్తున్నారు. అందువలన ఏ విధమైన అమ్మక వ్యవహారం కుదుర్చుకొనరాదని మరియు పైన తెలిపిన ఆస్తి కొనుగోలు చేయరాదని సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాను. ఈ హెచ్చరిక ప్రకటన తరువాత కూడా ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు ఏదైనా అమ్మక ఒప్పందం, సేల్ డీడ్స్ లేదా ఏవైన డీడ్స్ కుదుర్చుకుంటే వాటికి నా క్లయింట్ బాధ్యులుకారు మరియు వాటి నుండి ఏర్పడే అన్ని వ్యయాలు, పర్యవసానాలకు మీరే బాధ్యులవుతారు.

సం/- **డి. వెంకట్ రెడ్డి,** అడ్వకేట్
ఇం.నం.11-8-157/A, రోడ్ నం.9, క్రాంతినగర్, కొత్తపేట్, హైదరాబాద్. సెల్: **9948097075**


## సరఫరాను మెరుగు పర్చండి

హయత్‌నగర్, సెప్టెంబర్ 30: హయత్‌నగర్ ఓల్డ్ విలేజ్, సత్యానగర్ కాలనీ, శుభోదయ కాలనీ, అన్మగల్ బస్తీల్లో నెలకొన్న వాటర్ లోప్రెషర్ సమస్యను పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ హయత్‌నగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఏర్పుల దేవ ప్రసన్నకుమార్ కోరారు. శనివారం ఈ మేరకు వాటర్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, సిబ్బందితో కలిసి డివిజన్‌లోని లోప్రెషర్ సమస్య కలిగిన ప్రాంతాల్లో పర్యటించి లోప్రెషర్ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డివిజన్‌లోని ఆయా కాలనీల్లో నెలకొన్న లోప్రెషర్ సమస్యను జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి చర్యలు చేపడుతామని హామీనిచ్చారు. పలు కాలనీల్లో వాటర్ పొల్యుషన్ చెకింగ్‌ను పరిశీలించారు. వారి వెంట కాలనీవాసులు మోహన్‌రెడ్డి, దిలీప్, నాగేశ్, లక్ష్మీదాసు, ముత్యాలు, పావని, కృష్ణవేణి, జ్యోతి, సాయిసంపద తదితరులు ఉన్నారు.



సత్యానగర్ కాలనీలో వాటర్ సమస్యను పరిశీలిస్తున్న వాటర్ వర్క్స్ అధికారులు, బీఆర్ఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఏర్పుల దేవ ప్రసన్నకుమార్



జల్‌పల్లి మున్సిపాలిటీ 8వ వార్డులోని సైఫ్ కాలనీకి చెందిన ముజీబ్ ఉన్నీసాకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ జల్‌పల్లి మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు యూసుఫ్ పటేల్. **– పహాడీషరీఫ్, సెప్టెంబర్ 30**



ముస్లిం సొసైటీ మహేశ్వరం మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్‌కే ఆజాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం మహేశ్వరంలో ముస్లిం సొసైటీ నాయకులు ఎస్‌కే ఆజాంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎంఏ సమీర్, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్‌అలీ, హాజీబాబ, గౌస్, జావీద్, ఎండీ హనీఫ్, కమాల్ ఖాన్, పేరోజ్ పాల్గొన్నారు. **– మహేశ్వరం, సెప్టెంబర్ 30**

## డిప్యూటీ తాసీల్దార్‌కు గ్రామస్తుల వినతి



కందుకూరు, సెప్టెంబర్ 30: కొత్తగూడ సమీపంలోని కోళ్ల పౌల్ట్రీ ఫామ్‌ను తక్షణమే మూసివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. శనివారం గ్రామంలో గ్రామ సభను నిర్వహించిన అనంతరం సర్పంచ్ మల్లారెడ్డితో పాటు గ్రామస్తులు డిప్యూటీ తాసీల్దార్ తాజోద్దీన్‌కు, ఎంపీడీవో వెంకట్రామ్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ సమీపంలోని కోళ్ల పౌల్ట్రీ ఫామ్‌లో మృతి చెందిన కోళ్లు, వాటి రసాయనాలతో గ్రామంలో దుర్వాసన వెదజల్లుతుందని.. దీంతో పలువురు గ్రామస్తులు అనారోగ్యాలకు గురైనట్లు పలుమార్లు పౌల్ట్రీ యజమానికి దుర్వాసన రాకుండా తగు చర్యలు తీసుకోవాలని విన్నవించనా కూడా ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఇలాంటి పౌల్ట్రీ ఫామ్‌ను ప్రజలు అవస్థలు పడకముందే మూసివేయాలని లేని పక్షంలో పౌల్ట్రీ ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బొక్క ఓంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, వార్డు నెంబర్లు బ్రహ్మచారి, మర్రి శేఖర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివ, బాలేశ్, కృష్ణ, ప్రవీణ్, గ్రామస్తులు దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య గర్జనను విజయవంతం చేయాలి



వైశ్య గర్జన సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాచం సత్యనారాయణగుప్తా

ఆర్కేపురం, సెప్టెంబర్ 30 : వైశ్య జాతి హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం నేడు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించే వైశ్య గర్జనను విజయవంతం చేయాలని వైశ్య వికాస వేదిక ఫౌండర్ డా.కాచం సత్యనారాయణగుప్తా కోరారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం మైదానంలో వైశ్య గర్జన సభ ఏర్పాట్లను శనివారం పరిశీలించి మాట్లాడారు. తమ వైశ్య జాతి అభివృద్ధికి ప్రభుత్వాలు వైశ్య కమిషన్‌తో పాటు వైశ్య కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ వర్గీకరణలో వాటా కోసం అదేవిధంగా నిరుపేద వైశ్యులకు వైశ్య బంధు సైతం ఇవ్వడంతో పాటు పలు తీర్మానాలను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఈ గర్జనకు లక్షలాదిమంది వైశ్యులు తరలివస్తున్నారని, వారందరికీ తగిన విధంగా సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌గాంధీ, వైశ్య వికాస వేదిక సభ్యులు నంగునూరు రమేశ్, దయాకర్, బుక్క ఈశ్వరయ్య, సతీశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.